కేయూ డిగ్రీ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ విడుదల

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 26 : నవంబర్‌లో జరిగే కేయూ డిగ్రీ మొదటి, మూడో, ఐదో(రెగ్యులర్, బ్యాక్‌లాగ్) సెమిస్టర్ పరీక్షా ఫీజు నోటిఫికేషన్‌ను పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి తిరుమలాదేవి విడుదల చేశారు. అపరాధ రుసుం లేకుండా అక్టోబర్ 5వ తేదీ వరకు చెల్లించొచ్చని, వివరాలకు www.kakatiya.ac.in లేదా www.kuonline.co.in చూడొచ్చన్నారు.

నేడు ఐటీఐలో జాబ్‌మేళా

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 26 : ములుగురోడ్‌లోని వరంగల్ ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో ఈ నెల 27న టామ్‌కామ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చందర్ తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు రెజ్యూమ్‌ను tomcom.resume@gmail.coms పంపాలని, వివరాలకు www.tomcom.telangana.gov.inలో లేదా 99854 83931, 79959 57779, 78935 66493 సంప్రదించాలని కోరారు.

'బయోటెక్నాలజీ రంగంలో యువ శాస్త్రవేత్తలు అవసరం'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 26 : బయోటెక్నాలజీ రంగంలో యువ శాస్త్రవేత్తల అవసరం ఉందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ డైరెక్టర్ రీతూశర్మ అన్నారు. కేయూలో జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యూజీసీ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి, జువాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ శమిత, రాజేందర్, పర్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోరాట యోధులను గుర్తుంచుకోవాలి

- సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, సెప్టెంబర్26: జనగామ అంటేనే పోరాటాలకు నిలయమని, ఇక్కడ సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ పుట్టిన గడ్డ అని, వీరిని పోరాట యోధులుగా గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెంకిర్యాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపాన్న విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలేయ పల్లా మాట్లాడుతూ జనగామలో పాపన్న విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పోరాట యోధుల జయంతి, వర్ధంతిని అధికారికంగా జరిపించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. అనంతరం గ్రామంలోని చాకలి ఐలమ్మ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు గాడిపల్లి ప్రేమల తారెడ్డి, బాల్లె సిద్ధిలింగం, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, జైగౌడ ఉద్యమ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావు, బీజేపీ రాష్ట్ర నాయకుడు జేజాడి బీరప్ప, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబా ల నారాయణ గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, జిల్లా కార్య దర్శి బాల్నె వెంకటమల్లయ్య, బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, బీసీ సంఘం అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు కీర్తి లక్ష్మీనర్సయ్య, అంబాల ఆంజనేయులుగౌడ్, విగ్రహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెంకిర్యాలలో పాపన్న విగ్రహావిష్కరణలో నినాదలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నర్మెట: మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన బైరగోని రవీందర్‌గౌడ్ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం రాత్రి మృత దేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవీందర్ మృతి గ్రామంలోని పార్టీకి తీరని లోటన్నారు.

అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేశ్‌కుమార్

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 26: సోమనాథుడి మెమోరియల్ స్టాచ్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేశ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సోమనాథుడి మెమోరియల్ స్టాచ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. మిషన్ భగీరథ ట్యాంక్‌ను నిర్మిస్తామన్నారు. మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. డీఆర్‌డీఓ ద్వారా పర్యాటకులకు ఆటో సౌకర్యం కల్పిస్తామన్నారు. సౌకర్యాలపై కలెక్టర్ దృష్టికి తీసుకేళ్లి సమస్యలను పరిస్కారిస్తామని హామీ ఇచ్చారు. ఆనంతరం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవన మరమ్మతుల కోసం సంబంధిత ఏఈ, డీఈలను ఆదేశించారు. గ్రంథాలయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాలను పాఠకులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆలయ సూపరిం టెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఎంపీడీఓ ఆవుల రాములు, యం సుధీర్, లైబ్రేరియన్ కృష్ణ, సిబ్బంది కమ్మగాని శ్రావణ్ పాల్గొన్నారు.

చిన్నపెండ్యాలలో మండల స్థాయి క్రీడలు

చిల్పూరు,సెప్టెంబర్ 26 : మండలంలోని చిన్న పెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చిల్పూర్ మండల స్థాయి అండర్ 14, 17 క్రీడలను ఏర్పాటును చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం గుడిమల్ల సంపత్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి దాసరి గోవర్ధన్ ముందుగా జ్యోతిని, అనంతరం క్రీడాపథకాన్ని ఆవిష్కరించి క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, పోటీ తత్వం, సహకార భావం పెంపొందుతాయన్నారు. క్రీడాస్ఫూర్తిని, ప్రదర్శించాలని గెలుపు, ఓటములను సమానంగా, స్వీకరించాలని క్రీడలు జీవితంలో సమస్యలను ఎదుర్కోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపెండ్యాల గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల ఎంపీవో మధుసూదనా చారి, మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, తాళ్లపెల్లి సమ్మయ్య, మండల పాద్మశాల సంఘం అధ్యక్షుడు గజ్జల దామోదర్, గ్రామ నాయకుడు రవీందర్ రెడ్డి, చిల్పూరు ఎస్‌జీఎఫ్ఐ కన్వినర్ పీడీ జి. చుక్కమ్మ, ఎస్‌జీఎఫ్ఐ ఆర్గనైజర్ సెక్రటరీ జి. రవీందర్ ప్రసాద్, మండలంలోని వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి గోపాలకృష్ణ, జి దేవ్ సింగ్, కుమార్, దిలీప్, అజయ్, రేణుక, విద్యార్థిని విద్యార్థులు వివిధ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గూడూరులో కుల బహిష్కరణ

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 26: మండలంలోని గూడూరులో కుల బహిష్కరణ చోటుచేసుకుంది. బాధితుడు జ్యోతి సోమయ్య రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ కథనం ప్రకారం... తనకు తన పాలివాళ్లకు భూమి గొడవలు ఉన్నాయన్నారు. ఈ క్రమంలో కుల పెద్దలు పంచాయితీ పెట్టారు. పంచాయితీలో తనకు న్యాయం జరగకపోవడంతో వారి మాట వినలేదు. దీంతో కుల పెద్దలు తనను కుల బహిష్కుణ చేశారు. నా తల్లి చనిపోయినా కుల పెద్దలు ఎవరు రాలేదు. మూడో రోజు, ఐదో రోజు కార్యక్రమాలకు రాకపోవడంతో కుల పెద్దలపై ఈ నెల 22వ తేదీన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆరుగురుపై కేసు పెట్టానని తెలిపారు. ఈ విషయంపై ఎస్సై ఎం సాయి ప్రసన్నకుమార్‌ను వివరణ కోరగా కేసు పెట్టింది నిజమేనని, ఇంకా ఎవరిపై కేసు నమోదు కాలేదని, విచారణ జరుపుతామని చెప్పారు.

పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు

బచ్చన్నపేటలో జీపీ సిబ్బందికి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు.

పాలకుర్తి రూరల్/లింగాలఘనపురం/బచ్చన్నపేట/రఘునాథపల్లి/జనగామ రూరల్/దేవరుప్పుల/చిల్పూర్/స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబ ర్ 26: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పోస్టాఫీసు జీవన్ మిత్ర ఇన్సూరెన్స్ పత్రాలను, ఆశ కార్యకర్తలకు ఐడీ కార్డులను అందించారు. పారిశుధ్య కార్మికులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ బాండ్లతో పాటు హెల్త్ కిట్లను పంపిణీ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ పంచాయతీ సిబ్బంది శ్రమదానం చేసి మానవ హారం చేపట్టారు.

జనగామ డీఈవోపై ఆరోపణలు సరికావు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 26: జనగామ డీఈవో కే రాముపై ఆరోపణలు సరికావంటూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ హరిలాల్, ఎం వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈవోపై ఓ ప్రముఖ దినపత్రికలో(నమస్తే తెలంగాణ కాదు) అవాస్తవాలు రాయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కూడా వారు పేర్కొన్నారు. కొందరు ఉపాధ్యాయులు ఉద్దేశపూర్వకంగా అప్రతిష్ట పాలు చేయాలని చూడడాన్ని జిల్లా ఉపాధ్యాయ లోకం జీర్ణించుకోలేక పోతుందని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అధికారులను కావాలని వేధించినట్లయితే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జేఏసీ తరపున చౌకబారు ఆరోపణలు చేసేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అవసరమైతే జిల్లా స్థాయిలో వారికి వ్యతిరేకంగా ధర్నాలు, ఉద్యమాలకుసైతం వెనకాడబోమని హెచ్చరించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఏడీఈ

బచ్చన్నపేట 26: మండలంలోని పోచ్చన్నపేట, అలీంపూర్, కట్కూర్, కేసిరెడ్డిపల్లి, వీఎస్ ఆర్ నగర్‌లో గురువారం నూతనంగా రూ. 20లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ట్రాన్స్ పార్మర్స్‌ను ఏడీఈ వేణుగోపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్, సిబ్బంది సారయ్య, దీన య్య, అశోక్‌బాబు, జలంధర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పదిలో మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం

దేవరుప్పుల, సెప్టెంబర్26: మండల కేంద్రంలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 10 తరగతిలో పది జీపీ మార్కులు సాధించిన పల్నాటి సుకన్యను గురువారం సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు లావుడియా అనిల్‌చౌహాన్ సన్మానించారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామినాయక్, రాజునాయక్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

దేరుప్పుల,సెప్టెంబర్26: మండలంలో కామారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యా శాఖ అధికారి రాము తనిఖీ చేశారు. విద్యార్థులతో చర్చించి వారి ప్రగతి పై ఆరా తీశారు. పాఠశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. వారి వెంట ఎంఈవో గుంటిపల్లి కళావతి, కామారెడ్డిగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం రాజేంద్రకుమార్, ఎంఎస్ కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, సీఆర్పీ బుర్ర యాకస్వామి ఉన్నారు.

విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందజేత

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 26: మండలంలోని చాగల్లు జడ్పీ హైస్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లలమర్రి రఘుపతి 170 మంది విద్యార్థులకు సుమారు రూ. 80 వేల విలువైన స్కూల్ యూనిఫాం అందించి పాఠశాల సుందరీకరణకు సాయమందించారు. ఇన్‌చార్జి ఎంఈవో కొమురయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

రఘునాథపల్లి సెప్టెంబర్ 26: గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని డిప్యూటీ సీఈఓ సరిత పేర్కొన్నారు. మండల కేంద్రంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో నీటి సహాయకులకు అందిస్తున్న నాలుగు రోజుల శిక్షణలో బాగంగా గురువారం రెండవ రోజు ఆమె పాల్గొని మాట్లాడారు. శుభ్రమైన తాగు నీరు అందించేందుకు లికేజీలు ఉంటే ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని సూచించారు.

సోమేశ్వర ఆలయానికి పేరుకుపోయిన బకాయిలు

- 15 ఏళ్లుగా పెండింగే..
- 27న ఆలయంలో బహిరంగ వేలం

పాలకుర్తి,సెప్టెంబర్26: రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రాల్లో పాలకుర్తి సోమేశ్వరాలయం ఒకటి. ఇక్కడ కొలువైన సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తుంటారు. ఆలయ ఆదాయం రూ లక్షలో ఉన్నా.. స్వామి వారికి గుత్తేదారులు చెల్లించాల్సిన బకాయిలు మాత్రం లక్షల్లో పేరుకుపోయాయి. దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే టెండర్లలో కొంతమంది గుత్తేదారులు 2008 సంవత్సరం నుంచి ఇంత వరకు డబ్బులు చెల్లించకపోతున్నారు. ప్రతి సంవత్సరం ఆలయం వద్ద నిర్వహించే కొబ్బరి కాయలు, తలనీలాలకు నిర్వహించే బహిరంగ వేలం పాటలో పాల్గొనే కాంట్రాక్టర్లు టెండర్లను దక్కించుకుని దేవస్థానానికి డబ్బులను చెల్లించడం లేదు. బకాయిలు చెల్లిస్తేనే టెండర్‌లో పాల్గొనే నిబంధనలు ఉండడంతో బినామీ పేర్లతో టెండర్ల పాటలో పాల్గొనే తంతు ఇక్కడ జరుగుతుంది. ఈ విధంగా 2008 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు గుత్తేదారులు దేవస్థానానికి చెల్లించాల్సిన డబ్బులు లక్షల్లో ఉంటుదని స్థానికులు తెలిపారు.

బకాయిలు చెల్లించకుంటే చర్యలు : మోహన్‌బాబు, ఈవో పాలకుర్తి

సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి 15 ఏళ్లుగా టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలి.ఇప్పటి వరకు ఆలయానికి బకాయిలు చెల్లించని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.వారిని బ్లాక్ లిస్టులో పెడుతాం.బకాయిలు చెల్లించి దేవస్థానం అభివృద్ధికి పాటుపడాలి.

27న బహిరంగ వేలం

సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈనెల27న కొబ్బరి కాయలు పూజా సామగ్రి(అభిషేకం వాహన పూజ సామగ్రి మినహాయించి) తల నీలాలు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో మోహన్‌బాబు తెలిపారు.

పాలకుర్తి క్షీరగిరి క్షేత్రం

నవంబర్‌లో రిజిస్ట్రేషన్ బాదుడు!

- భారీగా పెరగనున్న చార్జీలు
- తుదిదశకు చేరిన థర్డ్ పార్టీ ఏజెన్సీ అధ్యయనం

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): నవంబర్ నుంచి సవరించిన చార్జీలను రిజిస్ట్రేషన్ చార్జీలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. వాస్తవానికి వ్యవసాయ, వ్యవసాయేతర, స్థిరాస్తుల రిజిస్ట్రేషన్‌కు కొత్త ధరలను ఆగస్టు 1 నుంచే అమలు చేయాలని భావించింది. ఈ మేరకు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ జూన్‌లో షెడ్యూల్‌ను విడుదల చేసింది. అధికారులు జిల్లాల్లో అధ్యయనం చేసి ప్రభుత్వానికి జూలైలో నివేదిక ఇచ్చారు. ఈ నివేదికపై ప్రభుత్వం సంతృప్తి చెందలేదు. దీంతో ధరల సవరణ అధ్యయన బాధ్యతలను ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వే నంబర్ల వారీగా భూముల విలువను అధ్యయనం చేసి, ఎక్కడ పెంచేందుకు అవకాశం ఉన్నదో, ఎక్కడ తగ్గించాల్సి వస్తుందో, ఎంత మేర సవరించాలో సూచించాలని పేర్కొన్నది. ఈ మేరకు ప్రైవేట్ సంస్థ అధ్యయనం తుది దశకు చేరిందని రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు తెలిపాయి. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం పనులు ప్రారంభం కావడం, ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరాన్ని నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యాల నేపథ్యంలో వాటి చుట్టుపక్కల ప్రాంతాల్లో భూముల సవరణపైనా అధ్యయనం చేసినట్టు చెప్తున్నారు. వారంరోజుల్లో ఈ నివేదిక ప్రభుత్వానికి చేరనున్నట్టు సమాచారం. ప్రభుత్వం సమీక్ష అనంతరం ఏ స్థాయిలో ధరలను సవరించాలో నిర్ణయిస్తారని చెప్తున్నారు. నవంబర్ మొదటివారంలో పెంపును అమలు చేసే అవకాశం ఉంది. 'ఇది రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు కాదు. శాస్త్రీయంగా ధరల స్థిరీకరణ. స్థానిక పరిస్థితులను బట్టి చార్జీలు పెంచాలో, తగ్గించాలో నిర్ణయం తీసుకొని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది' అని రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారి తెలిపారు.

బది'లీలల'పై కొరడా?

రిజిస్ట్రేషన్ల శాఖలో ఇటీవల బదిలీల్లో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకుంటారని సమాచారం. ఈ బదిలీల్లో అధికార పక్ష నేతలు, ఉన్నతాధికారుల సన్నిహితులకు కోరుకున్న స్థానాలను కట్టబెట్టారని ఆరోపణలు వచ్చాయి. రూ.కోట్ల మేర చేతులు మారినట్టు చర్చ జరిగింది. కొందరు అధికారులే దళారుల అవతారం ఎత్తి పోస్టింగ్‌ల బదిలీలల్లో కీలక పాత్ర పోషించారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ శాఖ మంత్రి, సీఎం గుర్రుగా ఉన్నట్టు సచివాలయ వర్గాలు చెప్తున్నాయి. త్వరలోనే చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం.

సహకార డెయిరీలకు సమాధి!

- హైదరాబాద్ పాలమార్కెట్‌పై ఆధిపత్యానికి హెరిటేజ్ యత్నం
- సర్కారు ప్రోత్సాహంతో ప్రాంతేతరుల పెట్టుబడులు
- శ్వేత విప్లవానికి బాటలు వేసిన కేసీఆర్ ప్రభుత్వం
- స్వరాష్ట్ర రైతుల పుట్టిముంచుతున్న రేవంత్ సర్కారు
- ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వ్యత్యాసం
- అదే ధరకు సేకరిస్తే రాష్ట్ర పాడి రైతుకు తీవ్రనష్టం

ఈ నెల 23న ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో రోడ్డుపై పాలను పారపోసి నిరసన తెలుపుతున్న పాడి రైతులు

కరీంనగర్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాడి రైతు మెడపై ప్రాంతేతరుల కత్తి వేలాడుతున్నది. స్వరాష్ట్రంలో శ్వేత విప్లవానికి కేసీఆర్ ప్రభుత్వం బాటలు వేస్తే.. కాంగ్రెస్ సర్కారు కుట్రల కారణంగా విజయ డెయిరీతోపాటు మిగిలిన కో ఆపరేటివ్ డెయిరీల మనుగడ కూడా ప్రమాదంలో పడే అవకాశం కనిపిస్తున్నది. ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ రాష్ట్రంలో రూ.200 కోట్లకుపైగా పెట్టుబడితో శామీర్‌పేటలో డెయిరీతోపాటు ఐస్‌క్రీం తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణంగా సహకరిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో పాలవిక్రయాల అతి పెద్ద మార్కెట్ హైదరాబాద్. ఇక్కడ రోజుకు 20 లక్షల నుంచి 22 లక్షల లీటర్లకుపైగా డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌కు అనుగుణంగా మార్కెట్‌ను అందిపుచ్చుకోవడంలో విజయ డెయిరీ లాంటివి కాస్త వెనుకబడగా..ఇపుడు ఆ మార్కెట్‌ను ప్రాంతేతర డెయిరీలు ఆక్రమిస్తున్నాయి. హెరిటేజ్, జెర్సీ, అమూల్, నందిని వంటి డెయిరీలు.. స్థానిక డెయిరీలకు మించి మార్కెట్‌లో విక్రయాలు చేస్తున్నాయి. ఒక్క హెరిటేజ్ వాళ్లే రోజుకు హైదరాబాద్‌లో 5 లక్షల లీటర్లకు పైగా పాల విక్రయాలు చేస్తున్నట్టు సదరు రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ సంస్థ పెట్టుబడులు పెట్టి హైదరాబాద్ మార్కెట్ మొత్తం శాసిస్తే రాష్ట్రంలోని విజయ డెయిరీతోపాటు కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు వంటి వాటి భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకునే ప్రమాదమున్నది.

రైతుల ఆదాయంపై దెబ్బ?

నిజానికి పాడి పరిశ్రమను ఆహ్వానించడం ఎవరూ తప్పుపట్టరు. కానీ సదరు పరిశ్రమతో రాష్ట్రంలోని పాడిరైతులకు వచ్చే ప్రమాదాలను పట్టించుకోకుండా రేవంత్ సర్కారు ముందు కెళ్తున్న తీరుపై విమర్శలొస్తున్నాయి. ఇప్పటికే హెరిటేజ్‌లాంటి సంస్థల దాటికి విజయ డెయిరీ కుదేలవుతుండగా.. ఇపుడు ఇతర కో-ఆపరేటివ్ డెయిరీలకూ ముప్పు పొంచిఉన్నది. దీనికి కారణం తెలంగాణతో పోలిస్తే ఆంధ్రాలో రైతులకు ఇచ్చే ఒక లీటర పాల ధరలో రూ.4 నుంచి రూ.7 వరకు వ్యత్యాసం ఉండడమే. ప్రస్తుతం 3 శాతం ఫ్యాట్ ఉన్న పాలను కరీంనగర్ డెయిరీ లీటర్‌కు రూ. 35.65కు కొనుగోలు చేస్తుండగా.. ఏపీలోని చిత్తూరులో రూ.31.50కు కొనుగోలు చేస్తున్నారు. 3.5 శాతం ఫ్యాట్ ఉన్న లీటర్‌పాలను చిత్తూరులో రూ.33కు కొనుగోలు చేస్తుండగా, కరీంనగర్ డెయిరీ రూ.40.25కు కొనుగోలు చేస్తున్నది. అంటే ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వరకు తేడా ఉన్నది. అక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసి.. రాష్ట్రంలోని డెయిరీల మార్కెట్‌ను దెబ్బతీసేందుకు సరికొత్త స్కీమ్ పెట్టి లేదా.. ధర తగ్గించి సదరు కంపెనీలు పాలు అమ్మే పరిస్థితులు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే పలు పాల కంపెనీలు ఈ తరహా మార్కెటింగ్‌కు పాల్పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రాంతేతర డెయిరీల పోటీని తట్టుకోవాలంటే రాష్ట్రంలోని కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు డెయిరీలు కూడా రైతుకు ఇచ్చే పాలసేకరణ ధరను తగ్గించాల్సి ఉంటుంది. పాల ధర తగ్గించకపోతే మార్కెట్ విక్రయాల్లో ఈ డెయిరీలు వెనుకబడిపోయే ప్రమాదమున్నది. తద్వారా డెయిరీలే మూతపడే ప్రమాదమున్నది. అదే జరిగితే కరీంనగర్, మూల్కనూరు డెయిరీ పరిధిలోనే దాదాపు 3 లక్షలకు పైగా పాడి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదమున్నది. ప్రాంతేతర డెయిరీల మార్కెట్‌కు దీటుగా పాలసేకరణ ధరలు తగ్గిస్తే రైతులకు గిట్టుబాటు కావన్నది నిపుణుల అభిప్రాయం. ఆంధ్రాలోని పాడిరైతులకు వచ్చే ఖర్చుతో పోల్చితే.. తెలంగాణలో వాతావారణం, ఇతర మార్పుల నేపథ్యంలో 25 శాతానికిపైగా అదనపు ఖర్చు వస్తుందని పాడిపరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి రైతాంగానికి సరిపడా రేటు గిట్టుబాటు అయ్యేందుకు కావాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టిపెటాలన్న అభిప్రాయాలు వ్యక్తవుతున్నాయి.

సగం చేపపిల్లలకు సర్కారు కోత

- తొలుత 85 కోట్ల పిల్లల పంపిణీకి ఏర్పాట్లు
- టెండర్ల సమయానికి 40కోట్లకే పరిమితి
- కాంగ్రెస్ ప్రభుత్వం నిధులవ్వకనే ఈ దుస్థితి
- నాలుగుసార్లు టెండర్లు పిలిచినా స్పందన కరువు
- బకాయిలపై ప్రశ్నించిన రైతులకు బెదిరింపులు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): ఉచిత చేపపిల్లల పంపిణీలో ప్రభుత్వం కోత పెట్టింది. సగానికి సగం కోత పెట్టిన ప్రభుత్వం 50శాతం చేపపిల్లల్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. తొలుత 85 కోట్ల చేపపిల్లల పంపిణీకి ప్రణాళికలు రూపొందించిన మత్స్యశాఖ.. టెండర్ల సమయానికి 40 కోట్లకే పరిమితం చేసింది. చేపపిల్లల పంపిణీలో కోతకు ప్రభుత్వం తగినన్ని నిధులు ఇవ్వకపోవడమే కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న నిధులతో 40కోట్లు పంపిణీ చేస్తామని, ప్రభుత్వం నిధులిస్తే మిగిలిన సగం పంపిణీ చేస్తామని స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతియేట 80 కోట్ల చేపల పిల్లల్ని, మరో 10 కోట్ల రొయ్య పిల్లల్ని పంపిణీ చేసేంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదే చేపపిల్లల పంపిణీకి కోత పెట్టడంపై మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగుసార్లు టెండర్లు పిలిచినా...

ఈ ఏడాది చేపపిల్లల పంపిణీకి మత్స్యశాఖ ఆపసోపాలుపడుతున్నది. జూలై 9నుంచి నేటి వరకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నది. రెండున్నర నెలల్లో నాలుగుసార్లు టెండర్లు పిలిచినా పంపిణీదారుల నుంచి స్పందన కరువైంది. గతేడాది బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఇవ్వకపోవడంతో పంపిణీదారులు ముందుకు రావడం లేదు. పాత బకాయిలు ఇస్తేనే టెండర్లలో పాల్గొంటామని పంపిణీదారులు చెబుతున్నారు. తొలుత పిలిచిన టెండర్‌లో ఒకే ఒక దరఖాస్తురాగా, రెండోసారికి 4దరఖాస్తులు వచ్చాయి. మూడోసారి 27వరకు దరఖాస్తులు వచ్చినట్టుగా తెలిసింది. ఇందులో కొంతమందికి వెరిఫికేషన్‌లో చేపల చెరువులు లేకపోవడంతో వారిని తిరస్కరించారు. ఇప్పుడు 19 జిల్ల